# AWARENESS PROGRAMME ON "GIRL HEALTH ISSUES"

## 7th April, 2021

**The Women's Study Centre of KBN College organized World Health Day on April 7th 2021. On this occasion an "Awareness Talk on Girls Health Issues" was organized by inviting Dr. G. Aparna, Professor& HOD, Dept. of Anatomy, NRI Medical College, Guntur.**

**Dr. Aparna, while addressing the girl students, emphasized on the measures to be taken to protect the health of the women. Women should take excessive care in developing the healthy habits. She also explained the significance proper diet, and maintaining healthy discipline to the girl students. She also focused on the common health problems faced by the teenage girls. She advised all the girls to cultivate proper food habits and a good exercise to have healthier life in their adult hood.**

***PHOTO GALLERY:***




Dr. G. Aparna, Professor & HOD, Dept. of Anatomy, NRI Medical College, Guntur




Dr. G. Aparna addressing the student gathering




Felicitation to the Guest

# Newspaper Clippings

ఈనాడు
epaper.eenadu.net

## ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** యువతులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎన్నారై మెడికల్ కళాశాల ఆచార్యులు జి.అపర్ణ అన్నారు. కేబీఎస్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం మహిళల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ఆహారపు అలవాట్లలో వస్తున్న మార్పుల వల్ల యువతుల్లో అత్యధికంగా ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. జంక్‌ఫుడ్‌తో పాటు తాత్కాలికంగా రుచిని కలిగించే ఆహారాన్ని తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురవడంతో పాటు దీర్ఘకాలిక సమస్యలుగా మారుతున్నాయని వివరించారు. మానవ జీవన శైలిలో శారీరక శ్రమ తగ్గిపోతుందన్నారు. తద్వారా ఆరోగ్య సమస్యలకు లోనవుతున్నాయని చెప్పారు. మంచి ఆహారాన్ని తీసుకునే విధంగా దృష్టి పెడితే ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ కె.నవీన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ పీఎల్.రమేష్, కృష్ణవేణి, మజరున్నీసా, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

Date : 09/04/2021 EditionName : ANDHRA PRADESH( AMARAVATI. ) PageNo :

## యువతులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

**వన్‌టౌన్, ఏప్రిల్ 8** : యువతులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి.అపర్ణ అన్నారు. కొత్తపేటలోని కేబీఎస్ కళాశాల ఉమెన్స్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం మహిళల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ జి.అపర్ణ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ఆహారపు అలవాట్లు కారణంగా యువతుల్లో అత్యధికంగా ఆరోగ్య సమస్య తలెత్తుతున్నాయన్నారు. ఆ సమస్యలు దీర్ఘకాలిక సమస్యలుగా మారుతున్నాయని చెప్పారు. నూతన జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గిపోయిందన్నారు. వీటిపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలన్నారు. మంచి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నవీన్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ పి.ఎల్.రమేష్, అధ్యాపకులు డాక్టర్ జి.కృష్ణవేణి, మజరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 09 April 2021
https://epaper.andhrajyothy.com/c/5

## యువతులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

వన్‌టౌన్, ఏప్రిల్ 8 (ప్రభ న్యూస్) : యువతులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎన్‌ఆర్ఐ మెడికల్ కళాశాల సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి అపర్ణ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్స్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరయిన డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ఆహారపు అలవాట్లు కారణంగా యువతులలో అత్యధికంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. జంక్‌ఫుడ్‌తో పాటుగా తాత్కాలికంగా రుచిని కలిగించే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. అవే సమస్యలు దీర్ఘకాలిక సమస్యలుగా మారు తున్నాయని చెప్పారు. మంచి ఆరోగ్య కరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఈ వరప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె నవీన్ కుమార్, అకాడమిక్ డైరక్టర్ పీఎల్ రమేష్, అధ్యాపకులు డాక్టర్ జీ కృష్ణవేణి, మజరున్నీసా పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Fri, 09 April 2021
https://epaper.prabha